www.chourasta.com
చౌరాస్తా
Good Morning Telangana
The Complete News way | 24.12.2023 | ఆదివారం



# శివమెత్తిన పల్లా

తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకల్లో ప్రోటోకాల్ రగడ మొదలైంది. ఫలితంగా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాల్సి పండుగలో పంచాయితీ షురూవైంది. అయితే నేతలు ఎవరికి వారు పట్టు సాధించే క్రమంలో అధికారులు సమిధలు అవుతున్నారా..? లేదా అధికారులే కావాలని ప్రతిపక్ష ఎమ్మెల్యేను పలచన చేస్తున్నారా..? అనేది తెలియడం లేదు. కానీ, అధికారులు, ప్రజాప్రతినిధులు తీరుతో మాత్రం పేదలకు దక్కాల్సిన క్రిస్మస్ గిఫ్టులు పక్కదారి పట్టినట్టుగా తెలుస్తోంది. అయితే శనివారం ప్రోటోకాల్ నిబంధనలు పాటించని ఆఫీసర్లపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కలెక్టర్ చాంబర్‌లో శివమెత్తడం సర్వత్రా చర్చకు దారితీసింది. **- చౌరాస్తా ప్రతినిధి, జనగామ**

## క్రిస్మస్ వేడుకల్లో ప్రోటోకాల్ రగడ

- అధికారుల తీరుపై ఎమ్మెల్యే పల్లా మండిపాటు
- చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు
- కలెక్టర్ చాంబర్‌లో వాగ్వాదం
- పోలీసుల రంగప్రవేశంలో పరిస్థితి అదుపులోకి..

### అసలు కథ ఇదీ..

ప్రభుత్వం చేపట్టిన క్రిస్మస్ వేడుకల్లో భాగంగా జనగామ లోని గాయత్రి గార్డెన్, ఎస్ఆర్ గార్డెన్‌లో సెలబ్రేషన్స్ కోసం అధికారులు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అయితే గాయత్రి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ హాజరుకానున్నారని ఒక రోజు ముందు నుంచే ప్రచారం చేశారు. అయితే ఈ కార్యక్రమానికి ఆమె హాజరుకాకపోవడంతో దీంతో ప్రోగ్రామ్ ఇన్‌చార్జిగా ఉన్న డీఆర్డీఏ పీడీ మొగిలప్ప, సీపీవో ఇస్మాయిల్‌లు డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, పీసీసీ మెంబర్ చెంచారపు శ్రీనివాస్‌రెడ్డితో పాటు మరికొందరు కాంగ్రెస్ లీడర్లతో జిల్లా కేంద్రంలో పాస్టర్లతో ప్రభుత్వం అందజేసిన క్రిస్మస్ గిఫ్టులను పంపిణీ చేశారు. దీంతో అసలు పంచాయితీ మొదలైంది. ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కాదని కాంగ్రెస్ లీడర్లతో ఏలా చేస్తారని బీఆర్ఎస్ లీడర్లు మండిపడుతున్నారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో ఎలాంటి పదవి లేని కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఫొటో ఎలా పెడతారని ప్రశ్నిస్తున్నారు.

### కలెక్టర్ చాంబర్‌లో లొల్లి లొల్లి..!

మరో వైపు క్రిస్మస్ గిఫ్టుల పంపిణీలో ప్రొటోకాల్ పాటించడం లేదని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కలెక్టర్ చాంబర్‌లో నిరసన చేపట్టారు. తనకు ఆహ్వానం పంపించి ఓడిపోయిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డితో మరో చోట పంపిణీ కార్యక్రమాన్ని ఎలా నిర్వహిస్తారంటూ ఆగ్రహం చేశారు. కాంగ్రెస్ పార్టీ నేతతో గిఫ్టులు పంపిణీ చేసేలా ఆదేశాలు ఉంటే చూపించాలంటూ కలెక్టర్‌ను నిలదీశారు. దాదాపు అరగంట సేపు కలెక్టర్ వర్సెస్ పల్లా వార్ కొనసాగించారు. పల్లా వెంట స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున చాంబర్‌లో చొచ్చుకు వెళ్లడంతో పోలీసులు



కొమ్మూరి ప్రతాప్‌రెడ్డితో కలిసి క్రిస్మస్ గిఫ్ట్ ప్యాక్‌లు అందజేస్తున్న అధికారులు

రంగప్రవేశం చేసి పరిస్థితిని చక్కదిద్దారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే పల్లా, ఏపీసీ దేవేందర్‌రెడ్డి మధ్యలో కూడా కొద్ది సేపు వాగ్వాదం జరిగింది. అనంతరం ఎట్టకేలకు కలెక్టర్ శివలింగయ్యతో కలిసి ఆర్ఎస్ గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



3 లో

## నయనానందం

### ఉత్తర ద్వార దర్శనం

- ఘనంగా ముక్కోటి ఏకాదశి



3 లో

## అన్ని మతాలను గౌరవించాలి

- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం



2 లో

## 'పాగాల' ఆదర్శప్రాయుడు

- జడ్పీ మీటింగ్‌లో సంతాపం

# అధికారులు, కాంగ్రెస్ లీడర్లు కుమ్మక్కైయ్యారు

■ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**జనగామ, చౌరాస్తా :** అధికారులు, కాంగ్రెస్ లీడర్లు కుమ్మక్కై పేద క్రిస్టియన్లకు చెందాల్సిన దాదాపు వెయ్యి గిఫ్ట్ ప్యాక్‌లను పంచుకున్నారని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. శనివారం కలెక్టరేట్ ముందు ఆయన మీడియాతో మాట్లాడారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రభుత్వం పేద ప్రజలకు అందించిన దుస్తులను కచ్చితంగా వారికే అందజేయాలని కోరారు. అయితే జనగామలో కాంగ్రెస్ ఓడిపోయినా అభ్యర్థికి లోబడి మంత్రి సురేఖ వస్తున్నారని అధికారులు మాయమాటలు చెప్పి పేదలకు ఇవ్వాల్సిన గిఫ్ట్ ప్యాకెట్లను అధికారులతో కలిసి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు పంచుకున్నార ఆరోపించారు. ప్రోటోకాల్ పాటించని అధికారులపై అసెంబ్లీ స్పీకర్, చీఫ్ సెక్రటరీకి ఫిర్యాదు చేస్తానని పల్లా తెలిపారు. ప్రశాంతంగా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు వచ్చిన తమపై పోలీసులు జులం చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు దొంగలకు సద్దులు మోయకండీ అంటూ పల్లా ఘాటుగా విమర్శించారు.

## పనుల విషయంలో తగ్గేదేలే..

**జనగామ రూరల్ :** ఐదేళ్లు ఏ ప్రభుత్వం ఉన్నా పనుల విషయంలో అసలు తగ్గేదేలే అని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. జనగామ నియోజకవర్గం నర్మెట రోడ్డు వైపున మెయిన్ రోడ్డు నుంచి ఎర్రగొల్లపహాడు గ్రామం వరకు దాదాపు 3కి.మీ బీటీ రోడ్డు పనులు గత ప్రభుత్వంలో రూ.90లక్షల నిధులు మంజూరు చేయగా శనివారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ గత ప్రభుత్వంలోనే రోడ్డు పనులు ప్రారంభించే సమయంలో ఎన్నికల నిర్వహణ కారణంతో పనులు ఆగిపోవడం జరిగిందన్నారు.. అనంతరం త్వరితగా పనులు పూర్తియ్యేలా చూడాలని అధికారులకు ఆదేశించారు.



# రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు జిల్లా జట్ల ఎంపికలు

**జనగామ, చౌరాస్తా:** రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలకు జిల్లా జట్లును ఎంపిక చేసినట్లు జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఐత. కిషన్ తెలిపారు. జిల్లాలోని లింగాల ఘనపురం బైపాస్ రోడ్ లో శనివారం ఉదయం 9 గంటల నుండి పోటీలు జరిగాయి. లింగాల ఘనపురం ఎస్ఐ బి.ప్రవీణ్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. సుమారు వందకు పైగా సైక్లింగ్ క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొన్నారు. ఇందులో గెలుపొందిన విజేతలు సిద్దిపేట జిల్లా లో ఈనెల 22 నుంచి 24 వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఓలంపిక్ సెక్రటరీ కైలాష్ యాదవ్, జనగాం జిల్లా సైక్లింగ్ అధ్యక్షులు ఇట్యాల శ్రీనివాస్, జనగాం జిల్లా ఎర్త్ ఫౌండర్ మంగళంపల్లి రాజు పాల్గొన్నారు.




# ‘పాగాల’ ఆదర్శప్రాయుడు

■ ఆయన విధానాలు అనుసరణీయం

■ జడ్పీ మీటింగ్‌లో ప్రముఖుల నివాళి

■ కంటతడి పెట్టిన వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి




**జనగామ, చౌరాస్తా :** దివంగత జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి ఆదర్శప్రాయుడని, ఆయన విధానాలు అందరికీ అనుసరణీయని జిల్లా పరిషత్ మీటింగ్ హాజరైన ప్రముఖులు అన్నారు. శనివారం జరిగిన జనగామ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి వైస్ చైర్‌పర్సన్ గింగరబోయిన భాగ్యలక్ష్మి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిలుగా జనగామ, పాలకుర్తి ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, యశస్వినిరెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పర్మార్ పింకేశ్ కుమార్ హాజరయ్యారు. ముందుగా పాగాల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జడ్పీ చైర్మన్ మృతికి సంతాపంగా సభను వాయిదా వేశారు. అయితే మిటింగ్‌లో పాగాల గురించి మాట్లాడుతూ వైస్ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి కన్నీరుమున్నీరయ్యారు. తను ఎప్పుడు మీటింగ్ వచ్చినా.. ‘అక్కా బచ్చన్నపేట నుంచి ఎలా వచ్చావ్.. బస్సులోనా.. ఉందు కారు పంపుతా..’ అంటూ పంపే వారని ఆయనను గుర్తుచేసుకుని కంటతడి పెట్టారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, ఎంపీపీ మేకల కలింగరాజు, జడ్పీటీసీలు గుడి వంశీధర్‌రెడ్డి, దీపిక, బొల్లం అజయ్, ఇల్లందుల బేబీ, పుస్కూరి శ్రీనివాసరావు, శ్రీనివాస్ నాయక్, పద్మజా వెంటకట్‌రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సంపతన్న ఆశయాలు కొనసాగిద్దాం..



సంపత్ రెడ్డి మరణం తీరనిలోటు. నేను సంపతన్న మొదటి మీటింగ్ అప్పుడు ఎమ్మెల్సీగా ఇక్కడికి వచ్చిన. మళ్లీ తర్వాత ఇప్పుడు రెండో సారి ఇలా వచ్చి మాట్లాడడం నాకు బాధాకరం. ఆయన 23 ఏళ్లు ఒకే పార్టీని నమ్ముకుని పనిచేశారు. ఆయనకు ఎన్ని సమస్యలు ఉన్నా అప్యాయంగా మాట్లాడుతూ అందరితో కలిసిపోయేవారు. రాజకీయాల్లో ఆయనో ఆదర్శన నేత. ఆయన ఆశయాలు తప్పకుండా కొనసాగిద్దాం. **- పల్లా రాజేశ్వర్‌రెడ్డి, జనగామ ఎమ్మెల్యే**

## నా సొంత తమ్ముడిలా ఉండేది



పాగాల సంపత్‌రెడ్డితో 21ఏళ్ల అనుబంధం ఉంది. మా ఇద్దరివి పక్కపక్క గ్రామాలు. ఉద్యమ సమయం నుంచి కలిసి పనిచేశాం. నన్ను అన్నా.. అన్నా.. అంటూ సొంత తమ్ముడిలా ఉండే వాడు. అసలు సంపత్‌రెడ్డి చనిపోయాడంటే నమ్మశక్యంగా లేదు. ఏదో పక్క నుంచి ఈ జడ్పీ హాల్‌లోకి వస్తాడనే అని పిస్తుంది. పాగాల మరణం నిజంగా బాధాకరం. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవుడిని ప్రార్థిస్తున్నా.

**- ఎడవెల్లి కృష్ణారెడ్డి, జనగామ జిల్లా గ్రంథాల చైర్మన్**



# ఆటో డ్రైవర్లను ఆదుకోండి

**స్టేషన్ ఘన్ పూర్, చౌరాస్తా :** మహాలక్ష్మి పథకంతో ఉపాధిని కోల్పోతున్న ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని ఆటో డ్రైవర్లు, యజమానులు డిమాండ్ చేశారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ కేంద్రం గాంధీ చౌరస్తా నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ల యూనియన్ గౌరవ అధ్యక్షుడు రాజారావు జైపాల్, మండల అధ్యక్షుడు గుర్రం మధు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం తో ఆటోలకు డిమాండ్ తగ్గిందని ఫలితంగా జీవనోపాధి కోల్పోతున్నామన్నారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్ల జీవనోపాధికి నెలకు రూ. 25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాస్ కుల సమ్మయ్య ఉపాధ్యక్షుడు చింత జోజి, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, దయాకర్, అన్వర్, శాగ శీను, గంగరాజు, చింత ప్రవీణ్, నీల మొగిలి, చేపూరి ఎల్లేష్, పారునంది బిక్షపతి, చెరుపల్లి విజయ్, సాదం భీమయ్య, తాళ్లపల్లి రమేష్, గాండ్ల ప్రవీణ్ వివిధ గ్రామాలకు చెందిన ఆటో డ్రైవర్లు, ఓనర్లు పాల్గొన్నారు.

# జనవరి 12న చలో పార్లమెంట్

**జనగామ, చౌరాస్తా:** జనవరి 12న ఢిల్లీలో జరగనున్న చలో పార్లమెంట్ ముట్టడిని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ భిక్షం అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం స్థానిక ఏబీవీ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. అందరికీ ఉచిత విద్య ఉపాధిని కల్పించాలని 16 లౌకిక విద్యార్థి సంఘాల చలో పార్లమెంట్ మార్చ్ నిర్వహిస్తున్నాం అని అన్నారు. ఇంతవరకు గడచిన పది సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత తక్కువగా నిధులు కేటాయిస్తుందని ఆరోపించారు. నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా విద్యారంగానికి అత్యంత ఎక్కువగా నిధులు కేటాయించాలని, అలాగే ఈ సంవత్సర బడ్జెట్లో కనీసం 20 శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సందీప్, కమిటీ సభ్యులు సాయి రామ్, కార్తీక్ పవన్, చరణ్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.







# ముక్కోటి మొక్కులు



ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా జనగామ జిల్లాలోని పలు వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శనివారం ఉదయం 6 గంటల నుంచే స్వామివారి దర్శనం కోసం జనం బారులుదీరారు. పట్టణంలోని పురాతన చెన్నకేశవ ఆలయం, అలాగే బాణాపురంలోని శ్రీవేంకటేశ్వరాలయంలో పూజారులు ప్రత్యక పూజలు నిర్వహించారు. స్వామివారలను సుందరంగా అలంకరించి భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా దర్శనం కల్పించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు  జరిగిన ఈ దర్శన కార్యక్రమంలో ఆద్యంతం ఆయా ఆలయాల్లో గోవింద నామస్మరణతో మార్మోగాయి. - చౌరాస్తా, జనగామ

## జనగామలో ఆటోడ్రైవర్ల ర్యాలీ

**జనగామ, చౌరాస్తా:** జనగామ జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనగామ పట్టణ ఉపాధ్యక్షులు ఎండీ అంజద్ పాషా ఆధ్వర్యంలో జనగామ పట్టణంలో ఆటో డ్రైవర్లు ర్యాలీ నిర్వహించారు.  జిల్లా అధ్యక్షులు జేరుపోతుల కుమార్ గారు విచ్చేసి స్థానిక రైల్వే స్టేషన్ వద్ద యూనియన్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.తదుపరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా తలపెట్టినటువంటి ఉచిత బస్సు ప్రయాణం వలన ఆటో డ్రైవర్లు, ఓలా, ఉబర్ మరియు క్యాబ్ డ్రైవర్లు రోడ్డున పడ్డారన్నారు.  రోజువారీగా పూటగడవడం లేని పరిస్థితుల్లో డ్రైవర్లు ఉన్నారు ఫైనాన్స్  ఇబ్బందులు, నెలవారి పిల్లల ఫీజులు, ఇతర ఈఎంఐలు కట్టలేని దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి డ్రైవర్ల పరిస్థితి ఆలోచించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బాల్దే శ్రీశైలం, బూడిద ప్రశాంత్, జనగామ మండల కార్యదర్శి ఎండి ఉస్మాన్, ఆత్మకూరి కిషన్, బొట్ల ప్రసాద్, మచ్చ శ్రీనివాస్, బర్ల మల్లయ్య, కందుల రాజు, కర్రె సతీష్ , జేన్నె మహేష్ , బచ్చన్నపేట మండల అధ్యక్షులు సందెల లక్ష్మణ్, పస్తం ఐలయ్య, తరిగొప్పుల మండల అధ్యక్షులు పాండ్యాల రాజు, నర్మెట మండల అధ్యక్షులు బోయిన లింగమూర్తి, గోపగొని రవిగౌడ్, అడ్డూరి శ్రీనివాస్,  కోలా సత్య నారాయణ, లింగాల గణపురం అధ్యక్షులు నల్ల మల్లయ్య,  మల్లయ్య పాల్గొన్నారు.

## అన్ని మతాలను గౌరవించాలి

■ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**స్టేషన్‌ఘన్‌పూర్, చౌరాస్తా :** అన్ని మతాలను గౌరవించడమే గొప్ప సాంప్రదాయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. క్రిస్మస్ పండగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే క్రిస్మస్ కానుకల పంపిణీ జనగాం జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ మండల కేంద్రంలోని కేర్ గార్డెన్లో శనివారం జరిగింది. స్థానిక ఆర్డీఓ వాసం రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి క్రైస్తవులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ, క్రిస్మస్, రంజాన్ పండుగలను రాష్ట్ర పండుగలుగా ప్రకటించి ఆదర్శంగా నిలిచారన్నారు.  అన్ని మతాలను గౌరవించడం మన సంప్రదాయమని ఆ దిశగా అడుగులు వేసిన ఘనత గత ముఖ్యమంత్రి కెసిఆర్ ది అన్నారు. శాంతి సామరస్యాలతోనే అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో మత ఘర్షణలు, కొట్లాటలు ఎక్కడ జరగలేదన్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఆనవాయితీని కొత్త ప్రభుత్వం కొనసాగించాలన్నారు. క్రైస్తవులు గౌరవంగా తలెత్తుకుని జీవించి పదిమందికి ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రపంచ దేశాల్లో క్రైస్తవులు అధికంగా ఉన్నారని ప్రేమ, సోదర భావం, కరుణ, దయ, జాలి చూపించే జీవన విధానం జీవులపై, జీవరాశులపై క్రైస్తవులు చూపించాలన్నారు. పాస్టర్లు బాలస్వామి, దేవవరం ల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీలు కందుల రేఖ, వరలక్ష్మి జడ్పీటీసీలు శ్రీనివాస్, మారపాక రవి, బొల్లం అజయ్, సింగిల్ విండో చైర్మన్ కరుణాకర్ రావు, ఎంపీటీసీలు బూర్ల లత శంకర్, గుర్రం రాజు, గన్ను నరసింహులు, బెల్లపు వెంకటస్వామి, పాస్టర్ అగస్టియన్ నియోజకవర్గంలోని పాస్టర్లు, క్రైస్తవ పెద్దలు పాల్గొన్నారు.





## హ్యాపీ క్రిస్మస్..

జనగామ పట్టణంలోని మృదుల కిడ్స్ స్కూల్‌లో శనివారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల సందర్భంగా స్కూల్ చిన్నారులు క్రిస్మస్ దుస్తులను ధరించి అందరినీ కట్టుకున్నారు. కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ తడకపల్లి సునీత ఆధ్వర్యంలో టీచర్లు పిల్లలకు ఆటపాలతో క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. - చౌరాస్తా, జనగామ



www.chourasta.com

# చౌరాస్తా

The Complete News way

Good Morning
Tealangana

కొత్త దారిలో పాత మిత్రుల పరిచయ వేదిక..

## మన చౌరాస్తా..





కాల గర్భంలో కలిసిన చరిత్రకు సాక్షి భూతం..

## మన చౌరాస్తా..

ఆటపాటలు, ఆందోళనల అడ్డా..

## మన చౌరాస్తా..





మది గదిలో దాగిన జ్ఞాపకాల గమనం..

## మన చౌరాస్తా..

ఆలిన్ వన్ కథనాలతో..
మీ ముందుకు వస్తోంది.

## e-ఎడిషన్